# యాలాల మండలలోని పలు గ్రామాలకు సీసీ రోడ్డు పనులు ప్రారంభం

● ఎమ్మెల్యే మనోహర్ రెడ్డిని కృతజ్ఞతలు తెలిపిన

● మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు అక్బర్ బాబా



**యాలాల మండలం,ఫిబ్రవరి,27(సమయం న్యూస్) :** వికారాబాద్ జిల్లా తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి దాదాపు 1కోటి 47 లక్షల తొ సీసీ రోడ్డు పనులు యాలాల మండల్ లో 25 గ్రామాలకూ అచ్చితపూర్, ఆడాల్ పూర్,అగ్గనూర్,బాణపూర్,బండమీది పల్లి, బెన్నూర్,చెన్నారం ,దేవులతం డా,గం గసాగర్, హాజీపూర్,జెక్కపల్లి, జంటుపల్లి,కామల్ పూర్, కిష్టపూర్, లక్ష్మీనారాయణపూర్, ముకుందాపూర్, ముద్దాయి పేట్, పగిడిపల్లి,పగిడ్యాల్, రేల గడ్డ తండా, సంగయ్యగుట్ట తం డా, తిమ్మాయిపల్లి, విశ్వనాత్ పూర్, యాలాల గ్రామాలకూ మంజూరు,తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డికి యాలాల మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు అక్బర్ బాబ కృతజ్ఞతలు తెలపడం జరిగింది.

## ఫిబ్రవరి 28న భావ రస నాట్యోత్సవం - సీజన్ 2

**హైదరాబాద్ ఫిబ్రవరి27(సమయం న్యూస్). :** 'మదాలస – స్పేస్ ఫర్ డివైన్ ఆర్ట్' ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగిన 'భావ రస నాట్యోత్సవం – సీజన్ 1', అద్భుతమైన స్పందనను సొంతం చేసుకుంది. ఈ ఏడాది జనవరి 4న హైదరాబాద్‌లోని ఫీనిక్స్ అరేనాలో కన్నులపండువగా జరిగిన ఈ కార్యక్రమంలో ప్రఖ్యాత శాస్త్రీయ నృత్య కళాకారులు సౌజన్య శ్రీనివాస్ గారు, మంజు వి. నాయర్ గారు, స్వప్న రాజేంద్రకుమార్ గారు తమ అసాధారణ నృత్య ప్రతిభతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు.

ఇప్పుడు 'భావ రస నాట్యోత్సవం – సీజన్ 2'కు రంగం సిద్ధమైంది. ఫిబ్రవరి 28, 2026 సాయంత్రం 6:30 గంటల నుండి హైదరాబాద్ లోని రవీంద్ర భారతిలో ఈ కార్యక్రమం జరగనుంది. ప్రఖ్యాత శాస్త్రీయ నృత్య కళాకారులచే భరతనాట్యం, కూచిపూడి ప్రత్యేక ప్రదర్శనలకు ఈ కార్యక్రమం వేదిక కానుంది.

**ప్రదర్శనల వివరాలు:** కళారత్న సౌజన్య శ్రీనివాస్ గారు -- భరతనాట్యం, కూచిపూడి (హైదరాబాద్)

ప్రమోద్ రెడ్డి గారు ఒ అభినేత్రి ఎన్‌సెంబుల్ -- భరతనాట్యం (హైదరాబాద్)

ఎం. సురేంద్ర నాథ్ గారు (ఎస్ఎన్ఏ యువ పురస్కార్ అవార్డు గ్రహీత) ఒ డా. బిజినా సురేంద్ర నాథ్ గారు -- కూచిపూడి (హైదరాబాద్)

**వేదిక:**రవీంద్ర భారతి, లక్డీకాపూల్,
హైదరాబాద్, తెలంగాణ -- 500004

**తేదీ ఒ సమయం:**ఫిబ్రవరి 28, 2026 । శనివారం
సాయంత్రం 06:30 గంటల నుండి

**ప్రత్యేక అతిథులు:**
రవి పాడి గారు
×=ూ, చీఫ్ కమర్షియల్ మేనేజర్, దక్షిణ మధ్య రైల్వే
శ్రీ అనుగు నర్సింహా రెడ్డి గారుడైరెక్టర్, భాషా మరియు సాంస్కృతిక శాఖ
వీర్నాల బాలాజీ గారుచైర్మన్ – వీర్నాల ఫౌండేషన్వ్యాఖ్యాత
వాచస్పతి శ్రీ అంబడిపూడి మురళీకృష్ణ గారుప్రముఖ తెలుగు యాంకర్, ప్రసిద్ధ వక్త మరియు సాంస్కృతిక వ్యాఖ్యాత

శాస్త్రీయ కళా వైభవానికి అద్దం పట్టేలా ఘనంగా ఈ కార్యక్రమం జరగనుంది.

## కరీంనగర్ జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన చిత్రా మిశ్రా



**కరీం నగర్ ఫిబ్రవరి27( సమయం న్యూస్). :** కరీంనగర్ జిల్లా నూతన కలెక్టర్ గా చిత్రా మిశ్రా శుక్రవారం కలెక్టరేట్ ఛాంబర్ లో బాధ్యతలు స్వీకరించారు. జిల్లా కలెక్టర్ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన చిత్రా మిశ్రాను కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, ఆర్డీవో మహేశ్వర్, ఏవో సుధాకర్ , పలువురు జిల్లా అధికారులు మర్యాదపూర్వకంగా కలిసి మొక్కలు, పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.



జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్.శివకుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క అందిస్తున్న జిల్లా కలెక్టర్ చిత్ర మిశ్రా.



కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలంను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క అందిస్తున్న జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా.

# డిఫెన్స్ డ్రైవింగ్ ప్రతి ఒక్కరి బాధ్యత

### ఎస్పీ డాక్టర్ వినీత్ IPS





**నారాయణపేట, ఫిబ్రవరి,27(సమయం న్యూస్) :** రోడ్డు ప్రమాదాలు నివారణే లక్ష్యంగా Arrive Alive 2వ విడత కార్యక్రమంలో భాగంగా నారాయణపేట జిల్లా రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోనీ మెడికల్ కళాశాలలో విద్యార్థులకు డిఫెన్స్ డ్రైవింగ్ మరియు రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ రోడ్డు ప్రమాదాల నివారణలో డిఫెన్స్ డ్రైవింగ్ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. సురక్షితమైన డ్రైవింగ్ అలవాట్లు అలవరుచుకోవడం ద్వారా అనేక ప్రమాదాలను నివారించవచ్చని సూ చించారు. వాహనం నడిపే ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని, వేగ పరిమితులను అతిక్రమించకూడదని, మైనర్ డ్రైవింగ్ చేయరాదని, మద్యం సేవించి వాహనం నడపడం పూర్తిగా నిషేధమని హెచ్చరించారు. ద్విచక్ర వాహనదారులు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలి, కారులో ప్రయాణించే వారు సీట్‌బెల్ట్ ధరించాలి అని సూచించారు. సెల్‌ఫోన్ ఉపయోగిస్తూ డ్రైవింగ్ చేయడం ప్రమాదకరమని, అప్రమత్తత కోల్పోతే ప్రాణా పాయం సం భవించవచ్చని పేర్కొన్నారు. ప్రతి వాహనదారులు తప్పకు ఒడా వాహనాలకు సంబంధించిన పత్రాలు ఆర్సి, లైసెన్స్, పొల్యూషన్ పత్రాలు కలిగి ఉండాలని సూచించారు .ప్రత్యేకంగా మెడికల్ విద్యా ర్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, మీరు రేపటి వైద్యులు కాబట్టి సమా జానికి మార్గదర్శకులుగా ఉండాలని, రోడ్డు భద్రతా నియమా లపై అవగాహన పెంచడంలో ముందుం డాలని పిలుపునిచ్చారు. ప్ర మాదాల్లో గాయపడిన వారి ప్రాణాలను కాపాడే బాధ్యత మీపై ఉం టుం దని, అందుకే ముందుగా మీరు సురక్షి తంగా ఉండటం అత్య వసరమని తెలిపారు. రోడ్డు ప్రమాదాల వల్ల ప్రతి సంవత్సరం అనేక మంది యువత ప్రాణాలు కోల్పోతున్నారని, చిన్నపాటి నిర్లక్ష్యం కూడా పెద్ద ప్రమాదాలకు దారి తీస్తుందని ఎస్పీ వివరించారు. కుటుంబంలో ఒక వ్యక్తి లేదా కుటుంబ పెద్ద రోడ్డు ప్రమాదంలో మరణిస్తే ఆ కు టుంబం మొత్తం కుటుంబం మొత్తం రోడ్డున పడే పరిస్థితి ఉంటుం దని మరియు ప్రమాదాలలో అంగవైకల్ ఏర్పడితే జీవితాంతం దుర్భ రమైన జీవితం గడపవలసి వస్తుందని కావున ప్రతి ఒక్కరూ బాధ్యతా యుతంగా డ్రైవింగ్ నిర్వహించాలని అవగాహన కల్పించారు. డిఫెన్స్ డ్రైవింగ్ అంటే ఇతరుల తప్పిదాలను కూడా ముందుగా ఊహించి జాగ్రత్తగా వాహనం నడపడం అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీఐ శివశంకర్, కళాశాల ప్రిన్సిపల్ కే.సంపత్ కుమార్ సింగ్, లెక్చరర్లు, ఎస్సై రాముడు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ముగింపులో విద్యార్థులు రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తూ సమాజంలో బాధ్యతాయుత పౌరులుగా వ్యవహరిస్తామని హామీ ఇచ్చారు.

# గద్వాల్ జిల్లాలో పత్తి విత్తనోత్పత్తి చేసిన రైతులకు బకాయిల చెల్లింపుపై కమిషన్ను కలిసిన మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత.

**హైదరాబాద్ ఫిబ్రవరి27( సమయం న్యూస్) :** రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి, సభ్యులు గోపాల్ రెడ్డి, భవానీ రెడ్డిలతో సమావేశమై రైతుల సమస్యను వివరించిన కవిత.

గద్వాల్ నుండి వచ్చిన రైతులతో సమావేశమై సమస్యను తెలుసుకున్న కమిషన్.

గతంలోనే గద్వాల్ పత్తి విత్తనోత్పత్తి రైతుల ఇష్యూ కమిషన్ దృష్టికి వేస్తే.. కలెక్టర్ ఆధ్వర్యంలో క్షేత్ర స్థాయిలో పర్యటించి కంపెనీల నుండి నష్టపరిహారం ఇప్పించిన విషయాన్ని వివరించిన కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి.

పోయిన సీజన్ లో సాగుచేసిన రైతులకు నష్టపరిహారం అందలేదని కొంత బకాయిలు ఉన్నట్లు కమిషన్ దృష్టికి కవిత తెచ్చారు.

కోదండరెడ్డి, రైతు కమిషన్ చైర్మన్.

కవిత ఓ ప్రతిపక్ష నాయకురాలిగా పనిచేస్తుంది

ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావడం మంచి సాంప్రదాయం

నిన్న నాకు కాల్ చేసి టైం తీసుకున్నారు

గద్వాల్ జిల్లాలో పత్తి విత్తనాలు ఏళ్లతరబడిగా పండిస్తున్నారు

గతంలోనే ఈ సమస్య మా దృష్టికి వచ్చింది

కమిషన్ క్షేత్ర స్థాయిలో పర్యటించి కలెక్టర్ ఆధ్వర్యంలో అక్కడే సమావేశం పెట్టాం

ఆర్గనైజర్ల తోనే ఈ సమస్య వస్తుందని విత్తన కంపెనీ వాళ్లకు చెప్పాము

విత్తన కంపెనీలు ఆర్గనైజర్లను అడ్డం పెట్టుకొని విత్తనోత్పత్తి చేస్తున్నారు

విత్తన కంపెనీల వారు ఇచ్చే విత్తనమే రైతులు సాగుచేస్తున్నారు

కవిత గారు రంజిత్ కుమార్ ద్వారా 10వేల మంది రైతులకు 200 కోట్ల బకాయిలు ఉన్నాయని చెబుతున్నారు

ఇది సీరియస్ విషయమే సీఎం దృష్టికి తీసుకెళతాం

రాష్ట్రంలో వ్యవసాయరంగానికి అధిక ప్రాముఖ్యత ఇస్తున్నారు

రుణమాఫీ, భరోసా, బోనస్ ఇచ్చి రైతులకు సీఎం అండగా నిలబడ్డారు

ఇటీవల సీఎం తో కమిషన్ సమావేశమైనప్పుదు చాలావిషయాలు చర్చకు వచ్చాయి

పంటల మార్పిడి చేయాలి

ఇతర పంటలకు కూడా బోనస్ ఇచ్చే అంశంపై చర్చించారు

పత్తి కొనుగోలు విషయంలో కేంద్రం ఆంక్షలు పెట్టడం సరికాదు

వరి కొనుగోలు విషయంలో కూడా ఒ౨ఱ ఇబ్బంది పెడుతోంది

కేంద్ర ప్రభుత్వ చట్టాలు రైతులకు ఇబ్బందిగా వున్నాయి

తెలంగాణ రాకముందు విత్తన కంపెనీలు అనుమతి కోసం వ్యవసాయ శాఖ కార్యాలయానికి వచ్చేవారు

కానీ గత పదేళ్లకాలంలో సెల్ఫ్ సర్టిఫికేషన్ ఇచ్చుకునే పరిస్థితి వచ్చింది

కల్తీ విత్తనాలు బాగా పెరిగాయి

విత్తనం అనేది రైతు హక్కు

మన పూర్వికులు విత్తనాన్ని కొనేవారు కాదు

కానీ ఇప్పుడు విత్తనం కొనుకొని పంటవేసుకునే పరిస్థితి వచ్చింది

కేంద్ర విత్తన చట్టం ముసాయిదా దారుణంగా వుంది



దానిపై రాష్ట్ర ప్రభుత్వం, కమిషన్ అభ్యంతరం తెలుపుతూ లేఖ రాశాం

విత్తన కంపెనీల వ్యవహారం బాగాలేదు

రాష్ట్ర పరిధిలో విత్తన చట్టం తీసుకురానున్నాం

ఆ కాపీని కూడా కవితకు ఇస్తాం

న్ బీటీ పత్తి విత్తనం అమ్మకానికి అనుమతి లేదు

భారత్ లోనే నిషేధం వుంది.

న్ బీటీ , కలుపు మందు కూడా నిషేధం వుంది. రైతులు జాగ్రత్తగా ఉండాలి

ఎర్రజొన్నల విషయంలో కూడా అలర్ట్ గా ఉండాలి

ఎర్రజొన్నలు విత్తనోత్పత్తి చేసే రైతులు కూడా ఇబ్బంది పడ్తున్నారు

సీఎం.. కమిషన్ వేదయం పై కూడా ఆలోచన చేయండి

వ్యవసాయం, రైతు సంక్షేమం కోసం కమిషన్ను ఏర్పాటు చేశారు

నిజామాబాద్ జిల్లాలో చాలామంది రైతులకు రుణమాఫీ అందలేదు

కో ఆపరేటివ్ బ్యాంకుల్లో ఆధార్ అనుసంధానం కాలేదు

రైతులు సహకార బ్యాంకుల్లో ఎలాంటి ఇబ్బంది లేదు

యూరియా యాప్ విషయంలో కూడా రైతులు కాస్తా ఇబ్బంది పడ్తున్నారు

ఆదిలాబాద్ జిల్లాలో కొన్ని ఏరియాల్లో సెల్ సిగ్నల్ సరిగ్గా ఉండదు

అలాంటిది యాప్ ఎట్లపనిచేస్త దని ప్రబ్బుత్వానికి సూచనలు చేశాం

కరెంట్ సరఫరా విషయంలో నాణ్యమైన విద్యుత్ ఇవ్వాలని చెప్పాము

కమిషన్.. ఇప్పటికే చాలా జిల్లాలో తిరిగింది

తక్కువ నీటితో పంటలు వేసుకోవాలని, పంటల మార్పిడి చేసుకోవాలని చెప్పాము.. దానికి మీ వంతు కూడా సహకారం కావాలి

కలుపు మందు విషయంలో కూడా రైతులను అవేర్నెస్ చేయండి

పసుపు రైతుల విషయంలో కూడా యంత్రపరికరాలు ఇవ్వాలని చెప్పాము .. ప్రభుత్వం ఇస్తుంది

కవితను .. అభినందించిన కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి

రైతుల సమస్యలను కమిషన్ దృష్టికి తీసుకురావడం అభినందనీయం.

గోపాల్ రెడ్డి.. కమిషన్ సభ్యులు..

ఎరువుల వాడకం తగ్గించాలి

యూరియా మోతాదుకు మించి వాడుతున్నారు

ఆర్గానిక్ వ్యవసాయం చేయాలనీ కమిషన్ కోరుతుంది

కమిషన్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నాం

ప్రకృతి వ్యవసాయం చేదయం వల్ల భూమి, పంట బాగుంటది

మనం కూడా ఆరోగ్యకరంగా ఉంటాం

ములుగు లో మొక్కజొన్న విత్తనోత్పత్తి చేసి నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇప్పించాం

మొక్క జొన్న సాగుచేసే సయమంలో పశువులు , కూలీలు చనిపోయారు

దేశంలో మొదటి సారిగా విత్తనకంపెనీల నుండి 4 కోట్ల నష్టపరిహారం అందించాం.

ఆర్గనైజర్లే బాగుపడ్తున్నారు రైతు బాగుపడ్తలేదు

# ముగ్ద జంక్షన్ వద్ద హెచ్ సిటీ చేపట్టిన పనులు. ట్రాఫిక్ మళ్ళింపు.

**హైదరాబాద్ ఫిబ్రవరి27( సమయం న్యూస్).:** ట్రాఫిక్ అడ్వైజర (TRAFFIC ADVISORY)హైదరాబాద్ సిటీ ఇన్నోవేటివ్ ఒ ట్రాన్స్‌ఫార్మేటివ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పనుల దృష్ట్యా బంజారాహిల్స్ రోడ్ నెం. 2 మరియు జూబ్లీహిల్స్ పరిసరాల్లో ట్రాఫిక్ మళ్లింపుహైదరాబాద్, ఫిబ్రవరి 26, 2026: జూబ్లీహిల్స్ చెక్ పోస్ట్, కేబీఆర్ పార్క్ ప్రవేశ ద్వారం మరియు ముగ్ధ జంక్షన్ వద్ద జరుగుతున్న స్టీల్ ఫ్లైఓవర్ మరియు అండర్ పాస్ నిర్మాణ పనులలో భాగంగా, 27.02.2026 నుండి బంజారాహిల్స్ రోడ్ నెం. 2లో పిల్లర్ పనులు ప్రారంభం కానున్నాయి. దీని కారణంగా ముగ్ధ జంక్షన్, కేబీఆర్ పార్క్ మెయిన్ గేట్ మరియు జూబ్లీహిల్స్ చెక్ పోస్ట్ మధ్య ట్రాఫిక్ రద్దీ ఏర్పడే అవకాశం ఉంది. వాహనదారులు తమ ప్రయాణాన్ని ముందుగానే ప్లాన్ చేసుకోవాలని మరియు అవసరమైన చోట మాత్రమే ట్రాఫిక్ మళ్లింపులు ఉంటాయని గమనించగలరు.

**ప్రత్యామ్నాయ మార్గాలు మరియు మళ్లింపులు:**

– 1. NFCL నుండి వచ్చే ట్రాఫిక్: శ్రీనగర్ కాలనీ టీ–జంక్షన్, సాగర్ సొసైటీ (ముగ్ధ), కేబీఆర్ పార్క్, జూబ్లీహిల్స్ చెక్ పోస్ట్, రోడ్ నెం. 36 ఒ 45 మరియు కేబుల్ బ్రిడ్జ్ వైపు వెళ్లే వారు.. శ్రీనగర్ కాలనీ టీ–జంక్షన్ మరియు సాగర్ సొసైటీ వద్ద మళ్లింపు తీసుకోగలరు. వీరు శ్రీనగర్ కాలనీ మెయిన్ రోడ్, ఇందిరానగర్ లేబర్ అడ్డా, జూబ్లీహిల్స్ రోడ్ నెం. 5, వెంకటగిరి ఎక్స్ రోడ్స్ మీదుగా జూబ్లీహిల్స్ చెక్ పోస్ట్ చేరుకోవచ్చు.

– 2. జూబ్లీహిల్స్ రోడ్ నెం. 36 ఒ 45 నుండి వచ్చే ట్రాఫిక్: చీఖీజూ వైపు వెళ్లే వారు.. జూబ్లీహిల్స్ చెక్ పోస్ట్, వెంకటగిరి రోడ్ నెం. 2, యూసుఫ్ గూడ బస్తీ, యూసుఫ్ గూడ చెక్ పోస్ట్, మైత్రీవనం, అమీర్‌పేట్ మీదుగా ఇందిరానగర్ లేబర్ అడ్డా, శ్రీనగర్ కాలనీ మరియు పంజాగుట్ట మెయిన్ రోడ్ వైపు వెళ్లవచ్చు.

– 3. ఖజా మరియు బంజారాహిల్స్ రోడ్ నెం. 1 నుండి వచ్చే వారు: కేబీఆర్ పార్క్, జూబ్లీహిల్స్ చెక్ పోస్ట్ వైపు వెళ్లే వారు.. బంజారాహిల్స్ రోడ్ నెం. 10 మీదుగా క్యాన్సర్ హాస్పిటల్ వద్ద ఎడమకు తిరిగి, అగ్రసేన్ ఐలాండ్, భారతీయ విద్యాభవన్ మీదుగా జూబ్లీహిల్స్ రోడ్ నెం. 45 వైపు వెళ్లవచ్చు.

– 4. మాసబ్ ట్యాంక్ నుండి వచ్చే వారు: కేబీఆర్ పార్క్, జూబ్లీహిల్స్ చెక్ పోస్ట్ వైపు వెళ్లే వారు.. విరించి హాస్పిటల్ (1/12) వద్ద ఎడమకు తిరిగి, అగ్రసేన్ ఐలాండ్, భారతీయ విద్యాభవన్ మీదుగా జూబ్లీహిల్స్ రోడ్ నెం. 45 వైపు వెళ్లవచ్చు.

**వాహనదారులకు సూచనలు:**

సాధ్యమైనంత వరకు రద్దీ సమయాల్లో (ఉదయం 8:30 -- 11:00 మరియు సాయంత్రం 5:00 -- 9:00) ఈ మార్గాల్లో ప్రయాణించవద్దు.

ట్రాఫిక్ పోలీసులు ఇచ్చే సూచనలు మరియు సైన్ బోర్డులను అనుసరించండి.

తాజా ట్రాఫిక్ అప్‌డేట్స్ కోసం నావిగేషన్ యాప్స్ (Google Maps మొదలైనవి) ఉపయోగించండి.

ట్రాఫిక్ రద్దీని తగ్గించడానికి ప్రజారవాణా లేదా కార్ పూలింగ్ (ఝుతీ౹ాశీశీశ్రీఱఅస్త్ర) కు ప్రాధాన్యత ఇవ్వండి.

భారీ వాహనాలు రద్దీ సమయాల్లో ఈ మార్గాల్లో ప్రయాణించవద్దు.

తాజా సమాచారం కోసం మా సోషల్ మీడియా వేదికలు (Facebook: facebook.com/HYDTP eT]jáTT Twitter/X: @HYDTP) అనుసరించండి. ప్రయాణంలో ఏదైనా అత్యవసర పరిస్థితి ఉంటే మా ట్రాఫిక్ హెల్ప్‌లైన్ 9010203626 కు కాల్ చేయగలరు.

పౌరులందరూ ఈ మళ్లింపులను గమనించి, తమ గమ్యస్థానాలకు చేరుకోవడానికి ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకుని హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులకు సహకరించవలసిందిగా కోరుతున్నాము.

జారీ చేసిన వారు: జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్, ట్రాఫిక్, హైదరాబాద్.

## "ప్రయాణిస్తున్న టిప్పర్ లో మంటలు"

● షార్ట్ సర్క్యూట్ కారణంగా లారీ దగ్ధం



**చేవెళ్ల ఫిబ్రవరి :27(సమయం న్యూస్) :** శుక్రవారం ఉదయం సుమారు 11 గంటల సమయంలో షాద్నగర్ నుండి షాబాద్ వైపు వెళుతున్న కంకర లోడ్ టిప్పర్ లారీ అంతారం గేట్ సమీపానికి చేరుకోగానే అకస్మాత్తుగా ఇంజన్లో మంటలు చెలరేగాయి.

మంటలు గమనించిన డ్రైవర్ లారీని రోడ్డు పక్కకు ఆపి సురక్షితంగా వాహనం నుండి బయటకు దిగాడు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని ఫైర్ ఇంజన్ సిబ్బందితో కలసి మంటలను అదుపులోకి తీసుకున్నారు. మంటలలో లారీ పూర్తిగా దగ్ధమైపోయింది. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణాన్ని జరగలేదు అని పోలీసులు తెలిపారు.

## ఆయిల్ ఫామ్ పెంపకంపై అవగాహన కార్యక్రమం..



**కోస్గి మండలం, ఫిబ్రవరి,27(సమయం న్యూస్) :** కోస్గి మండల పరిధిలోని నాచారం గ్రామంలో ఆయిల్ ఫామ్ పెంపకంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫీల్డ్ ఆఫీసర్ కే ఎస్ శ్వేతా మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ తోటల పెంపకం లాభదాయకమైన పంట అని అన్నారు. ప్రభుత్వం ఇచ్చే రాయితీలు ( సబ్సిడీలు) మరియు పంట సాగు విధానం నీటి నిర్వహణ ప్రాముఖ్యతను తెలియజేశారు. అనంతరం ఆయిల్ ఫామ్ సాగు చేస్తున్న రైతు యాదయ్య మాట్లాడుతూ కొన్ని తోటలు సందర్శించి మంచి దిగుబడి వస్తుందని తెలుసుకున్న తరువాతే ఆయిల్ సాగు చేశానని అన్నారు. ఆయిల్ ఫామ్ తోటల నుండి మంచి లాభం వస్తుందని, రైతులందరు ఆయిల్ ఫామ్ సాగు చేయడానికి ముందుకు రావాలని అన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ రేణుక, ఉప సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి శోభా యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్ బస్సు టిప్పర్ డి పిల్లలకు స్వల్ప గాయాలు

రంగారెడ్డి జిల్లా శంకర్పల్లి మండలంలో నారాయణ స్కూల్ బస్సు టిప్పర్ డి

స్వల్ప గాయాలతో బయటపడ్డ విద్యార్థులు ...పరారీలో ఉన్న బస్సు డ్రైవర్






**చేవెళ్ల ఫిబ్రవరి: 27 (సమయం న్యూస్) :** రంగారెడ్డి జిల్లా శంకర్పల్లి మండలంలోని మోకిలా గ్రామ పరిధిలో సోమవారం ఉదయం విషాదం చోటుచేసుకుంది. ఈ ఘటనకు కారణం ప్రతిరోజు బస్సు నడిపే డ్రైవర్ స్థానంలో ఈరోజు అతని కుమారుడు వాహనం నడిపినట్లు తెలుస్తుంది. అనుభవం లేకపోవడం అతివేగం కారణంగా బస్సు టిప్పర్ కు ఢీకొట్టాడు. ఈ ప్రమాదానికి కారణం డ్రైవర్ కొడుకే ప్రధానం అని అక్కడి స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రమాదం జరిగిన వెంటనే గ్రామస్తులు ఘటన స్థలానికి చేరుకొని గాయపడిన విద్యార్థులను సమీపంలోని ఆసుపత్రులకు తరలించారు ప్రస్తుతం వారికి మెరుగై నా వైద్యం అందిస్తున్నట్లు వైద్యులు తెలిపారు. కొంతమంది విద్యార్థులకు స్వల్ప గాయాలు అయినప్పటికీ మరికొంతమందికి చికిత్స కొనసాగుతోంది. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని పరిస్థితిని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ ఘటనతో తల్లిదండ్రులు ఆందోళన చెందారు. స్కూల్ యజమాన్యం పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని డ్రైవింగ్ లైసెన్స్ ఉన్న వ్యక్తులను అనుభవం ఉన్న డ్రైవర్ లనే నియమించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## తాండూరు అభివృద్ధిని చూసి ఓర్వలేకనే ఆరోపణలు

● బీఆర్ఎస్ నాయకులను ఆరోపణలను ఖండించిన

● కాంగ్రెస్ మండల పార్టీ మాజీ అధ్యక్షుడు అక్బర్ బాబా



**యాలాల మండలం,ఫిబ్రవరి,27(సమయం న్యూస్) :** ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో తాండూరు అభివృద్ధిలో దూసుకుపోతుంటే ఓర్వలేకనే బీఆర్ఎస్ నాయకులు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని యాలాల మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు అక్బర్ బాబా అన్నారు. బుయ్యని సోదరులపై బీఆర్ఎస్ యాలాల మండల నాయకులు చేసిన ఆరోపణలను ఆయన ఖండించారు. యాలాల వార్డు సభ్యుడు ఉమేష్, గ్రామ కమిటీ అధ్యక్షుడు నాగయ్య, ముదిరాజ్ సంఘం మండల ఉపాధ్యక్షుడు బుర్ణపురి నర్సిములు, కార్యదర్శి అహ్మద్, నాయకులు గొల్ల శ్రీనివాస్, జోగు నర్సిములు తో కలిసి విలేకరుల సమావేశాన్ని పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో ఓటమిని జీర్ణించుకోలేకనే మాట్లాడుతున్నారన్నారు.

## తెలంగాణ రాష్ట్ర డీజీపీ ఆదేశాల మేరకు, 'అరైవ్—అలైవ్' కార్యక్రమం

● ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎస్పీ స్నేహ మెహ్రా ఐపీఎస్



**వికారాబాద్, ఫిబ్రవరి,27(సమయం న్యూస్) :** జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా రూపొందించిన 'అరైవ్--అలైవ్' కార్యక్రమాన్ని వికారాబాద్ జిల్లా పోలీసులు అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నారు. ఈ క్యాంపెయిన్ లో భాగంగా వికారాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సత్యభారతి హాల్‌లో ప్రత్యేక కంటి వైద్య శిబిరం మరియు అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ముఖ్య అతిథిగా విచ్చేసి, జ్యోతి ప్రజ్వలన చేసి, జాతీయ గీతాలాపనతో కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, రోడ్డు నియమ నిబంధనలపై అవగాహన ఉన్నప్పటికీ, వాహనదారులు ప్రదర్శించే చిన్నపాటి నిర్లక్ష్యం అనేక కుటుంబాల్లో తీరని విషాదాన్ని మిగులుస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. డ్రైవర్ల ప్రాణాలు మాత్రమే కాకుండా, రోడ్డుపై ప్రయాణించే ఇతరుల ప్రాణాలు కూడా డ్రైవర్ల చేతుల్లోనే ఉంటాయని ఎస్పీ తెలిపినారు. వాహనం నడిపే సమయంలో క్రమశిక్షణ పాటిస్తే మన ప్రాణాలతో పాటు ఎదుటివారిని కూడా సురక్షితంగా ఉంచగలమని పేర్కొన్నారు. ప్రమాదాల నివారణకు ప్రజల్లో మరింత చైతన్యం తీసుకురావడానికి క్షేత్రస్థాయిలో మరిన్ని అవగాహన సదస్సులు నిర్వహిస్తామని, అదే సమయంలో నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ముఖ్యంగా కంటి చూపు లోపాలు ఉన్న డ్రైవర్లకు రాత్రి వేళల్లో ప్రమాద ముప్పు ఎక్కువగా ఉంటుందని ఎస్పీ సూచించారు. అందువల్ల డ్రైవర్లందరూ క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని, అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న ఆటో, కార్, బస్సు, లారీ డ్రైవర్లు, విద్యార్థులు మరియు యువతతో కలిసి ఆమె రహదారి భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ శిబిరంలో ప్రముఖ ఆసుపత్రుల సహకారంతో డ్రైవర్లకు కంటి పరీక్షలు నిర్వహించారు. అలాగే, కార్యక్రమంలో పాల్గొన్న మీడియా మిత్రులకు జిల్లా ఎస్పీ చేతుల మీదుగా హెల్మెట్లు పంపిణీ చేశారు. ఈ అవగాహన కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ బి. రాములు నాయక్, వికారాబాద్ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, టౌన్ ఇన్‌స్పెక్టర్ రఘు కుమార్, పోలీస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అశోక్, సబ్ డివిజన్ ఎస్.ఐలు, డ్రైవర్ యూనియన్ సభ్యులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఫుడ్ సేఫ్టీ సలహా కమిటీ సమావేశం

● ప్రతి ఆహారా వ్యాపార సంస్థ (యూనిట్) తప్పనిసరిగా పరిశుభ్రత,పారిశుధ్య పద్ధతిలను పాటించాలి-

● జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీనివాస్



**నారాయణపేట, ఫిబ్రవరి,27(సమయం న్యూస్) :** జిల్లాలోని ప్రతీ ఆహార వ్యాపార సంస్థ ( యూనిట్) తప్పనిసరిగా పరిశుభ్రత, పారిశుధ్య పద్ధతులను పాటించాలని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను తెలిపారు. జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో శుక్రవారం ఫుడ్ సేఫ్టీ జిల్లా స్థాయి సలహా కమిటీ సమావేశం నిర్వహించారు. జిల్లా స్థాయిలో రెండో సారి జరిగిన ఈ సమావేశంలో ఆర్డీవో రామచందర్ నాయక్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్, షెడ్యూలు కులాల అభివృద్ధి శాఖ అధికారి అబ్దుల్ ఖలీల్, జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి రషీద్, ఫుడ్ సేఫ్టీ అధికారి మౌనిక, వైద్య శాఖ అధికారి భిక్షపతి, డీడబ్ల్యూఓ కార్యాలయ సూపర్ వైజర్లు పాల్గొన్నారు. సమావేశంలో జిల్లాలో ఫుడ్ సేఫ్టీ గురించి చర్చించారు. ప్రతి ఆహార వ్యాపార యూనిట్ తప్పనిసరిగా చెల్లుబాటు అయ్యే రిజిస్ట్రేషన్ లేదా లైసెన్స్ కలిగి ఉండాలని, ప్రతి నెలా రిజిస్ట్రేషన్/లైసెన్స్ మేళా నిర్వహించడం జరుగుతుందని ఫుడ్ సేఫ్టీ అధికారి మౌనిక తెలిపారు. ఇష్టపడేవారు దరఖాస్తు చేసుకోవచ్చనీ, లైసెన్స్ అక్కడికక్కడే ఇవ్వబడుతుందని ఆమె చెప్పారు. ఆహార భద్రతా అధికారి ఆహార వ్యాపార సంస్థలను తనిఖీ చేసి, అనుమానిత నమూనాలను సేకరించి హైదరాబాద్ నాచారంలోని రాష్ట్ర ఆహార ప్రయోగశాలకు పంపించడం జరుగుతుందని, ల్యాబ్ నివేదిక ఆధారంగా చర్యలు తీసుకుంటామన్నారు. ల్యాబ్ నివేదిక నాణ్యత లేనిది అయితే తీర్పు కేసు నమోదు చేయబడుతుందనీ, 5 లక్షల వరకు జరిమానా విధించబడుతుందనీ ఆమె హెచ్చరించారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాలు, అంగన్ వాడీ కేంద్రాలలో ఫుడ్ సేఫ్టీ, తాగునీటి నమూనాలను సేకరించి ల్యాబ్ కు పంపడం జరిగిందని మౌనిక తెలిపారు. ఆయా పాఠశాలలు, వసతి గృహాలు, అంగన్ వాడీ కేంద్రాలకు లైసెన్సులు కూడా జారీ చేస్తామని, లైసెన్సు కోసం ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని ఆమె సూచించారు. గత సమావేశంలోనే అన్ని పాఠశాలలు, వసతి గృహాలు, అంగన్ వాడీ కేంద్రాల నిర్వాహకులు లైసెన్సుల కోసం ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని సూచించినా... ఇంత వరకు ఎవరూ స్పందించ లేదని ఫుడ్ సేఫ్టీ అధికారిని మౌనిక రెవెన్యూ అదనపు కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్లారు. స్పందించిన ఆయన అన్ని ప్రభుత్వ పాఠశాలల హెచ్ ఎం లు, వసతి గృహాల వార్డెన్లు, అంగన్ వాడీ టీచర్లు తప్పని సరిగా లైసెన్స్ ల కోసం ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని ఆదేశించారు.

## 4వరోజు సర్పంచ్ ల శిక్షణా కార్యక్రమం

● హాజరైన ACLB సుధీర్,డీపీఓ డాక్టర్. జయసుధ



**కొడంగల్ మున్సిపల్, ఫిబ్రవరి,27(సమయం న్యూస్) :** 4 వ రోజు సర్పంచ్ ల శిక్షణా కార్యక్రమానికి ఏ సీ ఎల్ బీ (ూజూదీ) సుధీర్, డీపీఓ డా. జయసుధ హాజరైనారు. ఏ సీ ఎల్ బి సర్పంచ్ లను ఉద్దేశించి మాట్లాడుతూ శిక్షణా కార్యక్రమాన్నీ సద్వినియోగం చేసుకోమని, గ్రామంలో పర్యటించి ప్రజల అవసరాలు తెలుసుకొని, అవి తీర్చడానికి కృషి చేయాలని తెలిపారు. ఇందులో మాస్టర్ ట్రైనర్స్(ఝఊఅవతీం)డా. వినయ కుమార్ ఎంపీడీవో, వికారాబాద్ , రాములు ఎంపీడీవో బంటారం, సంధ్య,డీఎల్ పి ఓ ఋఞూ వికారాబాద్, సుందర్ ఎంపిఓ పూడూరు, యాదగిరి, ఎంపిఓ మోమిన్పేట, దయానంద్,ఎం.పి.ఓ, వికారాబాద్, అంజిరెడ్డి,ఏ.పి.ఓ, మర్పల్లి మరియు 4 మండలాల ఎంపిడివోలు ఉషశ్రీ, వెంకన్నగౌడ్, జైపాల్ రెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## హెల్మెట్ ప్రాణ రక్షణకు కవచం

● మద్దూరు ఎస్సై విజయ్ కుమార్

● జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ IPS ఆదేశాల మేరకు



**మద్దూరు మున్సిపల్, ఫిబ్రవరి,27(సమయం న్యూస్):** రోడ్డు ప్రమాదాలను నివారించి ప్రాణ నష్టాలను తగ్గించాలనే లక్ష్యంతో తెలంగాణ పోలీసు శాఖ చేపట్టిన Arrive Alive కార్యక్రమంలో భాగంగా మద్దూరు టౌన్‌లో ఎస్సై విజయ్ కుమార్ ఆధ్వర్యంలో వాహనదారులకు రోడ్డు భద్రతా నియమాలు మరియు హెల్మెట్ వినియోగంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై విజయ్ కుమార్ మాట్లాడుతూ... ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా నాణ్యమైన హెల్మెట్ ధరించాలని తెలిపారు. హెల్మెట్ ధరించడం ద్వారా ప్రమాద సమయంలో తలకు గాయాలు తగిలి ప్రాణాలను రక్షించుకోవచ్చని చెప్పారు. వెనుక కూర్చునే వ్యక్తి కూడా హెల్మెట్ ధరించడం అంతే ముఖ్యమని సూచించారు. అలాగే, మితిమీరిన వేగం, మద్యం సేవించి వాహనం నడపడం, సెల్‌ఫోన్ ఉపయోగిస్తూ డ్రైవింగ్ చేయడం వంటి చర్యలు ప్రమాదాలకు కారణమవుతాయని హెచ్చరించారు. ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించడం ప్రతి వాహనదారుడి బాధ్యత అని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తమ కుటుంబ సభ్యుల భద్రత దృష్ట్యా రోడ్డు భద్రతా నియమాలు పాటించి సురక్షిత ప్రయాణాన్ని అలవాటు చేసుకోవాలని ఎస్సై విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, స్థానికులు, వాహనదారులు పాల్గొన్నారు.

## నవందిగీ (బషీరాబాద్) లో హుబ్లీ ఎక్స్ప్రెస్ రైలుకు స్టాఫ్ ఏర్పాటు ఎంతో సంతోషం

● పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి- తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి





**తాండూరు, ఫిబ్రవరి,27(సమయం న్యూస్) :** వికారాబాద్ జిల్లా నావంద్గీ ( బషీరాబాద్)లో హుబ్లీ ఎక్స్ప్రెస్ రైలుకు స్టాప్ ఏర్పాటు చేయడం ఎంతో సంతోషకరం. చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి - తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి వికారాబాద్ జిల్లా నావాండ్గి (బషీరాబాద్)లో హుబ్లీ ఎక్స్ప్రెస్ రైలును ఆపాలంటూ గత 13 సంవత్సరాలుగా పోరాటాలు చేసి, ఎన్నో వినతి పత్రాలను సమర్పించిన బషీరాబాద్ ప్రజల కోరిక నేడు శుక్రవారం 27వ తేదీ నుండి హుబ్లీ ఎక్స్ప్రెస్ రైలు నావాండ్గి (బషీరాబాద్)లో స్టాప్ ఏర్పాట్లు చేయడం ఎంతో సంతోషించదగిన విషయమని చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి - తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అన్నారు. నా మీద నమ్మకం ఉంచినందుకు బషీరాబాద్ ప్రజలకు ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మా చేవెళ్ల ప్రాంత ప్రజలకు ఎంతో అవసరమైన పని చేసిన ప్రధాని మోదీ , రైల్వే మినిస్టర్ అశ్వినీ వైష్ణవ్ , వి. సోమన్న ,(ఎస్ సి ఆర్) అధికారులు (జి ఎం) శ్రీవాత్సవ ,(డి జి ఎం) లు ఉదయ్ నాథ్, కిరణ్,(సీ పీ ఆర్ ఓ )బి. శ్రీధర్ కుమార్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. హుబ్లీ ఎక్స్ ప్రెస్ రైలులో నావంద్గీ నుంచి హైదరాబాద్ వరకు స్థానిక ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి, ప్రయాణికులతో పాటు ప్రయాణం చేస్తూ బయలుదేరారు.

